నేటి నుండి రాష్ట్రస్థాయి హాకీ పోటీలు

విశాలాంధ్ర-నక్కపల్లి : ఈనెల 8 నుండి 10 తేదీ వరకు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ హాకీ అండర్ 14 బాలబాలికల పోటీలు నిర్వహిస్తున్నట్లు అనకాపల్లి జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ నాగేశ్వరరావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 8 నుండి 10 తేదీ వరకు అండర్ 14 బాలబాలికల హాకీ పోటీలకు 13 జిల్లాల నుంచి 26 టీములు పాల్గొంటున్నాయని అందులో 13 మంది బాలురు జట్లు 13 మంది బాలికలు జట్లు పాల్గొంటున్నారని 500 మంది క్రీడాకారులు వందమంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర హోం మంత్రివర్యులు వంగలపూడి అనిత పలువురు జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు.

నర్సీపట్నంలో రూ.67.35 కోట్లతో 220 కెవి సబ్‌స్టేషన్ పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-నర్సీపట్నం(అనకాపల్లి): అమరావతి నుండి రాష్ట్రవ్యాప్తంగా 5 సబ్ స్టేషన్లు ప్రారంభోత్సవం, 12 సబ్ స్టేషన్ లకు ముఖ్యమంత్రి వర్చువల్ గా శంకుస్థాపనలు చేశారు.అందులో భాగంగా నర్సీపట్నం లో 67.35 కోట్ల రూపాయలతో 220 కె వి సబ్ స్టేషన్ నిర్మాణపనులకు కూడా శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో విద్యుత్ సరఫరా నష్టాలు తగ్గించుటకు, నాణ్యమైన విద్యుత్ నిరంతరం సరఫరా కు రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సబ్ స్టేషన్ లు ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. గురువారం వర్చువల్ గా జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ. కరెంటు సమృద్ధిగా ఉంటే పరిశ్రామిక అభివృద్ధి ఉంటుందని, ఉద్యోగుల కల్పన జరిగి పేదరికం పోతుందని తెలిపారు. ఇప్పుడు శంకుస్థాపన చేసిన పనులను సంవత్సరకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత ఐదు సంవత్సరాలుగా కుంటుబడిన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడతామని తెలిపారు. 1998 సంవత్సరంలో దేశంలోనే విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకొచ్చిన మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. సాంకేతిక అభివృద్ధి, సంస్కరణ మూలంగా 2004 నాటికి విద్యుత్ సంస్థలను ఒక స్థాయికి తీసుకు వచ్చామని, కానీ 2014 నాటికి రాష్ట్రం విడిపోయే సమయానికి 22.5 మిలియన్ల యూనిట్ల కొరతతో పారిశ్రామిక మూతపడే స్థాయికి రాగా నాలుగు నెలల కాలంలోనే పరిస్థితిని చక్కదిద్దడం జరిగిందని ముఖ్యమంత్రి తెలిపారు. అప్పుడు చేసుకున్న విద్యుత్

ఒప్పందాలను కాదని గత ప్రభుత్వం విద్యుత్ సంస్థలను ఆర్థిక నష్టాలలోకి నెట్టిందన్నారు. అతి తక్కువ ధరకు లభించే సోలార్, పవన విద్యుత్తులను వినియోగించుకోలేదని, స్వార్థంతో అధిక ధరలకు కొనుగోలు చేశారని తెలిపారు. రాష్ట్రంలో 90 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పెరిగిపోయిందని, చెత్త నుండి కరెంటు ఎరువులు తయారీ యూనిట్లను నిలిపివేశారని, వాటిని వచ్చే సంవత్సరం అక్టోబర్ నాటికి మరల ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి తెలిపారు. శాంతి భద్రతలు అదుపులో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని, శాంతి భద్రతల విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యక్తిగతంగా ఆడబిడ్డలపై అనుచిత వ్యాఖ్యలు, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే వారిపై తీవ్ర చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నేరస్తులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. పోలీసులు నేరస్తుల కంటే సమర్థవంతంగా పనిచేయాలని, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నేరస్తులను శిక్షించుటకు మరింత కఠినమైన చట్టాలను రూపొందించనున్నట్లు తెలిపారు. గౌరవప్రదమైన రాజకీయాలు చేయాలని, వ్యక్తిగత విమర్శలు, కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు సరికాదన్నారు. ప్రతి కుటుంబంలో పిల్లలకు మంచి చెడు నేర్పాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణణ్ మాట్లాడుతూ . ప్రస్తుతం 132/33 కె వి విద్యుత్ సబ్ స్టేషన్ ను 230 కె వి స్థాయికి పెంచడం వల్ల అనకాపల్లి జిల్లాలోని ఆరు మండలాల్లో గల 175 గ్రామాలకు అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మూడు మండలాల్లో గల 369 గ్రామాలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం వల్ల ఈ ప్రాంత వాసులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్తు అందుతుందన్నారు. సంవత్సర కాలంలో ఈ సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పూర్తి చేయటం జరుగుతుందన్నారు. నిరంతర నాణ్యమైన విద్యుత్ లభ్యం కావడం వల్ల ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుటకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి వి వి రమణ,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, జెడ్ పి టి సి సుకల రమణమ్మ, మునిసిపల్ కమీషనర్ సురేంద్ర కుమార్, కౌన్సలర్ లు సి హెచ్ పద్మావతి, ఎం. రామరాజు, ఎ పి ఇ పి డి సి ఎల్ చీఫ్ ఇంజనీర్ బి. శ్యామ్ ప్రసాద్ ఇతర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-కే కోటపాడు : స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ఏరియాలో సాంకేతిక పనుల మరమ్మత్తులకు నేడు శుక్రవారం విద్యుత్తు నిలిపివేస్తున్నట్లు ఏఈ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. కే కోటపాడు చౌడువాడ గుండుపాలెం గుల్లేపల్లి ఏ కోడూరు మేడిచర్ల రొంగలి నాయుడుపాలెం దాలివలస గొట్లాం , కె.సంతపాలెం ఆర్లే ఏ భీమవరం పైడెంపేట గ్రామాల్లో ఉదయం తొమ్మిది నుండి రెండు గంటల వరకు విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని అన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన డిఈ

విశాలాంధ్ర-నాతవరం: మండలం లోని పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను గురువారం పంచాయతీరాజ్ డిప్యూటీ ఇంజనీర్ ఈ .ఈశ్వరరావు పరిశీలించారు. ముందుగా ఎం.బి.పట్నం గ్రామంలో పనులను పరిశీలన చేసినారు. అనంతరం మాట్లాడుతూ, చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యతతో పనులు చేయాలన్నారు. అలాగే ఎంపీ పట్నం గ్రామంలో రెండో విడతగాను, రూ.50 లక్షలతో చేపట్టే పనులను పరిశీలించామని మండలంలో రెండో విడతగాను ఏడు కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయన్నారు.అనంతరం వైబి పట్నం, గన్నవరం, వెదురుపల్లి గ్రామాలలో అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈయన వెంట నాతవరం జెఈ వెంకటేశ్వరమ్మ, ఇంజ నీరింగ్ అసిస్టెంట్ శివాజీ, టెక్నికల్ అసిస్టెంట్ ఎస్.చంద్రశేఖర్ ఉన్నారు.

నిరుద్యోగ యువతకి ఉపాధి

నైపుణ్య అభివృద్ధి, శిక్షణ

విశాలాంధ్ర-అనకాపల్లి కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే స్థాపించబడ్డ నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్స్ (నేక్) ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డిసి) వారి సమర్పణలో నిరుద్యోగ యువతకు ఉపాధి కొరకు కొన్ని కోర్సులు ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన 4.0(పీఎం కెవివై 4.0) పథకం కింద ఉచిత శిక్షణ మరియు ఉపాధి నిమిత్తము నేరుగా దరఖాస్తుల కోరడమైనది. కోర్స్ పేరు సర్వేయర్ విద్యా అర్హత ఇంటర్ వయోపరిమితే 15-45 సంవత్సరములు శిక్షణా కాలం సుమారు 3 నెలలు, సంప్రదించవలసిన ఫోన్ నెంబరు 77803 74625 , కోర్స్ పేరు ఎలక్ట్రీషియన్ విద్యా అర్హత 10 తరగతి వయో పరిమితి 15-45 సంవత్సరములు శిక్షణా కాలము సుమారు 3 నెలలు. సంప్రదించవలసిన ఫోన్ నంబరు 77802759221, శిక్షణ "నేక్" శిక్షణా కేంద్రం, మాకవరపాలెం (నర్సీపట్నం దగ్గర) నందు జరుగును, శిక్షణార్థులకు శిక్షణా కాలంలో స్టేషనరీ ఉచితంగా అందజేయబడును, శిక్షణ పూర్తిగా నాన్ - రెసిడె న్షియల్ పద్ధతిలో ఉండును, శిక్షణ అనంతరం సంబంధిత రంగములో(ప్రైవేటు సెక్టార్లలో) ఉపాధి కల్పించబడును, శిక్షణకు ఎటువంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదు, ఆసక్తిగల అభ్యర్థులు పై ఫోన్ నంబర్స్ సంప్రదించవలసినదిగా కోరడమైనది. ఎస్. వి. ఎస్. ఎస్. రవికుమార్ అసిస్టెంట్ డైరెక్టర్, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్స్, అనకాపల్లి జిల్లా. ప్రకటన ఇవ్వడమైంది.

రైతు బజార్లు ఏర్పాటుకు కృషి : ఎమ్మెల్యే బండారు

విశాలాంధ్ర-కె కోట పాడు: విశాఖ, అనకాపల్లి జిల్లాలో ఉన్న ప్రధాన పట్టణాల్లో కొత్తగా రైతు బజార్లు ఏర్పాటుకు కృషి చేస్తానని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. గురువారం ఈ మండలం మర్రివలస గ్రామంలో కూరగాయలు పండించే రైతులకు రైతు బజారు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియోజకవర్గంలో ఉన్న కే కోటపాడు దేవరాపల్లి చీడికాడ మండలాల నుండి అధిక సంఖ్యలో రైతుల కూరగాయలు పండిస్తున్నారని , వారికి సరైన మార్కెటింగ్ సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కే కోటపాడు మండలం లో ఉన్న కూరగాయల రైతులు విశాఖలో ఉన్న అన్ని మార్కెట్లలో విక్రయాలు చేస్తున్నారని ఇతర ప్రాంతాలకు చెందిన రైతులు మాత్రం కూరగాయలు రవాణా చేయలేక దళారులు చేతిలో మోసపోతున్నారని అన్నారు. ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని కూరగాయలు నిలువ చేసుకునేందుకు ప్రతి మండలానికి కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయడమే కాకుండా , అనకాపల్లి నర్సీపట్నం ఎలమంచిలి తదితర చోట్ల రైతు బజార్లు ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. జల్ జీవన్ మిషన్ పథకంలో జరిగిన అక్రమాల వల్ల అనేక గ్రామాలకు త్రాగునీటి సౌకర్యం అందడం లేదని అన్నారు. అవన్నీ సరి చేయడం జరుగుతుందని త్వరలో ప్రతి ఇంటి ఇంటికి కుళాయిలు ఏర్పాటు చేసి త్రాగునీటికి చర్యలు తీసుకుంటానని అన్నారు. అలాగే అనేక గ్రామాల్లో స్మశాన వాటికలు లేవని , వాటన్నింటికీ త్వరలో నిధులు విడుదల చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. సమావేశంలో మార్కెటింగ్ శాఖ ఏడి షేక్ యాసిన్ మాట్లాడుతూ రైతు బజార్ కార్డులు కొరకు 637 దరఖాస్తులు వచ్చాయన్నారు. ప్రస్తుతం ఉన్న రైతు బజార్లలో అతి కొద్ది మంది రైతులకు అవకాశాలు ఉండటంతో 238 మందికి లాటరీ పద్ధతిలో ఎంపిక చేస్తామన్నారు. ఇందులో మాడుగుల నియోజకవర్గానికి 135 కార్డులు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు రొంగలి మహేష్ జూరెడ్డి రాము బిజెపి నాయకులు చల్లా సత్యనారాయణమూర్తి కోటాని ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా జీడిమామిడి తోటలకు బీమా పథకం

ఉద్యాన అధికారి శిరీష

విశాలాంధ్ర-మాకవరపాలెం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా 2024-25 రబీ కాలానికి జీడిమామిడి తోటలకు స్వచ్ఛంధ భీమా పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని మండల ఉద్యాన శాఖ అధికారి ఎస్. శిరీష తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు స్వచ్ఛంధ భీమాలో భాగంగా ఎకరానికి 1540/- ప్రీమియం చెల్లించాలని ఎన్ని ఎకరాలైన భీమా చేసుకొనవచ్చునని . ఒక ఎకరానికి భీమా హామీ మొత్తం 30800 రూపాయలు .వస్తుంది అని అన్నారు. అంతేకాకుండా అనకాపల్లి జిల్లాకు అగ్రికల్చర్ ఇన్సురన్స్ కంపెనీ వారిని ఎంపిక చేయడం జరిగింది అన్నారు .పంట ఋణము తీసుకోని వాళ్ళు ఈ భీమాను కామన్ సర్వీస్ సెంటర్స్ (సీఎస్‌సి) ద్వారా లేదా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పీఏసీఎస్) ద్వారా గానీ స్థానిక బ్యాంకు లలో గానీ జిల్లాకు ఎంపిక చేసిన కంపెనీ ద్వారా గానీ లేదా రైతు నేరుగా నేషనల్ క్రాప్ ఇన్సురన్స్ పోర్టల్ (ఎన్‌సిఐపి) లో చేసుకోవలసి ఉంటుంది.అని బ్యాంకు ద్వారా పంట ఋణము తీసుకున్న వాళ్ళు అయితే నేరుగా బ్యాంకు వారిని సంప్రదించవలసి ఉంటుంది.ఇందుకు గానూ సంబంధిత రైతు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం, ధృవీకరణ పత్రం, VAA /VHA/VSA ల ద్వారా పంట సాగు ధ్రువీకరణ పత్రం, మొబైల్ నెం, బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్సు జత పరచవలసి ఉంటుంది. ఇందుకు గాను నవంబర్ 15, 2024 చివరి తేదిగా ప్రకటించడమైనది. కాబట్టి జీడిమామిడి రైతులు అందరు తప్పనిసరిగా భీమా చేసుకోవలసినధిగా ఉద్యానశాఖ ద్వారా కోరడమైనది అని శిరీష అన్నారు.

కాన్సర్ వ్యాధిని అరికట్టాలంటూ ర్యాలీ

విశాలాంధ్ర-కశింకోట: కశింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కేంద్రం వైద్యధికారి డా. తిరుపతిరావు ఆధ్వర్యంలో, కాన్సర్ వ్యాధిని గూర్చి ర్యాలీ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా డా.తిరుపతిరావు మాట్లాడుతూ కాన్సర్ వ్యాధిని గూర్చి ఇంటింటికి వెళ్లి ప్రజలందరికి అవగాహన కలిగించాలని, వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి చికత్సలు అందేలా చూడాల్సిన బాధ్యత మనంనందరి పైన ఉందని, అందుకే సిబ్బంది అందరూ వ్యాధుల తీవ్రతను తగ్గించాలని అన్నారు. ఈకార్యక్రమం లో ఎంపీహెచ్ఈఓ సత్యన్నారాయణ, పీహెచ్ ఎన్ సత్యవతి, సూపర్వైజర్స్, సిహెచ్ఓ లు, ఏఎన్ఎం లు ఆశా కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫొటోరైటప్2; అకాడమీ డైరెక్టర్ చంద్రశేఖర్

భవన నిర్మాణకార్మికులు సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-అనకాపల్లి: భవన నిర్మాణకార్మికులు సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఈ నెల 11న అనకాపల్లి ఆర్ డి వో కార్యాలయం వద్ద జరిగే ధర్నా ను జయప్రదం చేయాలని శ్రీగౌరి శంకర్ తాపీ పని వారు సంఘం(ఏఐటీయూసీ) అధ్యక్షులు ఎన్ కొండలరావు పిలుపు నిచ్చారు. గురువారం మండలం లోని కూండ్రం గ్రామంలో జరిగిన నిర్మాణకార్మికులు సమావేశం లో ఆయన మాట్లాడుతూ.ఉచిత ఇసుక ను ప్రభుత్వ మే అన్ని ప్రాంతాల్లో స్టాక్ పాయింట్ల ద్వారా సరఫరా చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం లో వస్తే సంక్షేమబోర్డు ఫైల్ పై మొదటి సంతకం పెడతామని హామీ నిలబెట్టి కోవాలని లేకుంటే గత వైసిపి ప్రభుత్వం పట్టిన గతే మీకు పట్టుతుందని హెచ్చరించారు కార్యక్రమంలో కార్యదర్శి కె. శ్రీనివాసరావు,ఉపాధ్యక్షులు జె.రామారావు, ఎస్. సూరిబాబు, కె అప్పలనాయుడు, సురేష్, వై.బుజ్జి, రమణ, పి శ్రీనివాస్ రావు, తాతబాబు, రామారావు పాల్గొన్నారు.

ప్రాథమిక వ్రాత పరీక్షలో అర్హత సాధించి దరఖాస్తు ను ఆన్‌లైన్ చేయని వారికి ఇదే చివరి అవకాశం

ఎస్పీ తుహిన్ సిన్హా



విశాలాంధ్ర బ్యూరోచీ అనకాపల్లి: స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో నిర్వహించే స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ కానిస్టేబుల్ పోలీసు నియా మక ప్రక్రియలో భాగంగా స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ కానిస్టేబుల్ సివిల్ (పురుషులు, మహిళలు), ఎస్‌సిటి పోలీస్ కానిస్టేబుల్ ఏపీఎస్పీ (పురుషులు) పోస్టులకు జరిగిన ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఫిజికల్ మెజర్‌మెంట్ టెస్ట్, ఫిజికల్ ఎఫిషియెన్సీ పరీక్షలు ఈ ఏడాది డిసెంబర్ చివరి వారంలో నిర్వహించనున్న సంధర్భంగా అభ్యర్థులు స్టేజ్-2 దరఖాస్తు ఫారమ్ ను (ఎస్ఎల్‌పిఆర్ బి) వెబ్‌సైట్ లో ఇంకా నింపని వారు ఈనెల 11 మధ్యాహ్నం మూడు గంటల నుంచి 21 సాయంత్రం ఐదు గంటల వరకు (ఎస్ఎల్‌పిఆర్‌బి) వెబ్సైట్లో అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ వెబ్‌సైట్‌ను తరచుగా చూడడం వల్ల ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకోవచ్చున్నారు. ఆన్లైన్ దరఖాస్తు ఫారం https://slprb.ap.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంద న్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఏదైనా సమాచారం కోసం అభ్యర్థులు కార్యాలయ పని వేళల్లో హెల్ప్ లైన్ నెంబర్: 94414 50639 ,91002 03323 సంప్రదించాలని ఎస్పీ సూచించారు.

డిసెంబర్ 1న జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్

విశాలాంధ్ర-పరవాడ; ఎయిమ్స్ అకాడెమీ కాంపిటీటివ్ కోచింగ్ సెంటర్ మూడోవార్షికోత్సవం సందర్భంగా 3నుంచి 5వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఈ ఏడాది డిసెంబర్ 1వ తేదీన జిల్లా స్థాయి ఎయిమ్స్ అకాడెమీ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించనున్నట్లు అకాడమీ డైరెక్టర్ వర్రి చంద్రశేఖర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. విశాఖ ఉక్కునగరం సెక్టార్ 9లో గల ఆంధ్రకేసరి కళాక్షేత్రం నందు పరీక్ష జరుగుతుందన్నారు. ఈ పరీక్ష పూర్తిగా ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుందని, ఇందులో గెలుపొందిన వారికి షీల్డులతో పాటు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా ప్రైజ్‌మనీ అందజేస్తామని చెప్పారు. వివిరాలకు 95428 40541, 73964 44339 నెంబర్లకు సంద్రించాలని కోరారు.

విద్యార్థులకు క్యాన్సర్ నిరోదక టీకాలు

విశాలాంధ్ర- పాయకరావుపేట: మావనసేవ, దిగుమర్తి ఫౌండేషన్ ఆర్థిక సహాయంతో మండలంలోని పెద రామభద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు హెచ్‌పివి రెండవ డోస్ క్యాన్సర్ నిరోధక టీకాలు వేశారు. సుమారు 200 మందికి ఉచితంగా టీకాలు వేశారు. అవగాహన, టీకాలతో క్యాన్సర్‌ను అరికట్టవచ్చని డాక్టర్ డి.రఘు నాథరావు, డాక్టర్ లీల దిగుమర్తి తెలిపారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం కోడి శ్రీనివాసరావు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీరాంపురంలో ఆక్రమణదారులకు నోటీసులు



విశాలాంధ్ర-పాయకరావుపేట: మురికి కాలువలు ఆక్రమించి ఇళ్లు, దుకాణాలు నిర్మాణాలు చేపట్టిన వారికి మండలంలోని శ్రీరాంపురం పంచాయతీ అధికారులు ఎట్టకేలకు నోటీసులు జారీ చేశారు. కాలువలు ఆక్రమించి నిర్మాణాలు అనే వార్త విశాలాంధ్రలో ప్రచురితమైంది. దీనిపై స్పందించిన జిల్లా పంచాయతీ అధికారి ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీనిపై పంచాయతీలో తీర్మానం చేసి ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేశారు. పారిశుధ్య నిర్వహణ పనులలో భాగంగా మురికినీరు పోయేందుకు ఆక్రమించుకొని చేపట్టిన నిర్మాణాలు ఆటంకం కలిగిస్తున్నాయని, ఇంటి, దుకాణాల ముందు ఉన్న మురికి కాలువలు ఆక్రమించిన ఆక్రమణలు నోటీసు అందిన 3రోజుల్లోగా తొలగించాలని పంచాయతీ కార్యదర్శి వై.సత్యనారాయణ ఇచ్చిన నోటీసుల్లో పేర్కొన్నారు. తొలగించని పక్షంలో పంచాయతీ రాజ్ చట్టం 1994 సెక్షన్ 45 ప్రకారం ఆక్రమణలు తొలగించి, తొలగింపుకు అయిన ఖర్చును ఆక్రమణదారుల నుండి వసూలు చేస్తామని నోటీసులో పేర్కొన్నారు. గ్రామంలో మురికి కాలువలు ఆక్రమించిన 37మందికి నోటీసులు జారీ చేసినట్లు పంచాయతీ కార్యదర్శి వై.సత్యనారాయణ తెలిపారు.

పోలీసు నిర్బంధంలో వైసిపి నాయకులు

విశాలాంధ్ర-మాకవరపాలెం: నర్సీపట్నంలో మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ చేపట్టిన ధర్నాకు వెళ్ళే వైసీపీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. నర్సీపట్నంలో జరుగు ధర్నా నేపథ్యంలో బుధవారం తెల్లవారుజాము నుంచే చంద్రయ్యపాలెం వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నేత యర్రాపాత్రుడు, వైసీపీ యూత్ అధ్యక్షుడు పిల్లా శ్రీను బుచ్చన్నపాలెం వైయస్సార్ పార్టీ నాయకుడు రుత్తల శ్రీనుతోపాటు వివిధ గ్రామాలకు చెందిన నలభై మంది వైసీపీ నేతలని పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించారు.

బహుజన వర్గాలకు రాజ్యాధికారం బిఎస్‌పి తోనే సాధ్యం

సూదికొండ మాణిక్యాలరావు

విశాలాంధ్ర-అనకాపల్లి: దేశంలో బహుజన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు పరిష్కారం రాజ్యాధికార సాధన మాత్రమే అని బహుజన్ సమాజ్ పార్టీ అనకాపల్లి ఇంచార్జ్ సూదికొండ మాణిక్యాలరావు అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా గురువారం పట్టణం లో పలు చోట్ల ప్రజలను కలసి వారికీ బి ఎస్ పి పార్టీ సిద్ధాంతములను, ఆశయాలను వివరించారు . దేశం లో అట్టడుగు బలహీన వర్గాల సంక్షేమం వారి అభివృద్ధి కోసం బహుజన వర్గాల హక్కుల పరిరక్షణ కొరకు బహుజన్ సమాజ్ పార్టీ ని ఆదరించాలని కోరారు.

కుమారపురంలో మురికినీటి సమస్య పరిష్కరించాలి

విశాలాంధ్ర-పాయకరావుపేట: మండలంలోని కుమారపురం గ్రామం లోని ఎస్సీ కాలనీ రోడ్డులో ఏళ్ల తరబడి మురికి నీటి సమస్య ఉన్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని గ్రామ స్తులు ఆరోపిస్తున్నారు. మురికి కాలువల్లో నీరు రోడ్లపైకి వస్తున్నాయని పంచాయతీ దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా పట్టించుకోలేదని గ్రామ స్తులు వాపోతున్నారు. వీధిలోకి వెళితే దుర్వాసనలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా మని, అంటురోగాలు వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు. గ్రామంలో మురికి కాలువలు సక్రమంగా లేవని, రోడ్లపైకి ప్రవహిస్తున్న మురికిని అరికట్టాలని ఆప్రాంత వాసులు కోరుతున్నారు.

రోడ్లపై ప్రవహిస్తున్న మురుగునీరు

భీమవరం పాలసొసైటీ డైరెక్టర్లు ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర -యస్. రాయవరం : మండలంలోని భీమవరం గ్రామంలో విశాఖ డైరీ ఆధ్వర్యంలో నిర్వహించే పాల సొసైటీలో నాలుగు డైరెక్టర్ల పదవులు ఖాళీ అవడంతో గురువారం డైరీ సిబ్బంది సమక్షంలో ఎన్నిక నిర్వహించారు. టిడిపి మద్దతుదారులైన పాలపర్తి సత్యనారాయణ, కోయిలాడ వెంకట తమ్మయ్య, అత్తిలి వెంకటేశ్వరరావు, శరకం కన్నయ్య నాయుడు లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు డైరీ సిబ్బంది వెల్లడించారు. ఎటువంటి సంఘటన జరగకుండా ఎస్. రాయవరం పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు అతికంశెట్టి రాము, శతకం బుజ్జి, చంటి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాలక్ష్మి పథకానికి కేంద్రం ఆమోదం : రూ.10లక్షల రుణం

విశాలాంధ్ర-చోడవరం: విద్యాలక్ష్మి పథకం ఆమోదం తెలిపి, విద్యార్థులకు శుభవార్త తెలియజేసింది కేంద్ర ప్రభుత్వం. ఈ పథకం కింద ఉన్నత చదువులకు ప్రతీ విద్యార్థికి రూ.10 లక్షల వరకు రుణ సదుపాయం కల్పిస్తారు. ప్రధాన మంత్రి విద్యాలక్ష్మి పథకానికి కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. దీని ద్వారా ఏటా 22 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది. కేంద్రం హామీతో దేశంలోని 860 విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు రూ.10 లక్షల వరకు రుణం లభించనుంది. లోన్లో 75% వరకు బ్యాంకులకు కేంద్రం గ్యారంటీ ఇవ్వనుంది. దీనిపై 3 శాతం వడ్డీ రాయితీ ఉండనుంది. ఇందుకోసం కేంద్రం రూ.3,600 కోట్లు కేటాయించనుంది.

డైట్ లో ముగిసిన సాఫ్ట్ స్కిల్స్ ట్రైనింగ్ వర్క్‌షాప్

విశాలాంధ్ర-అనకాపల్లి: స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) కళాశాల నందు మేజిక్ బస్సు అను ట్రైనింగ్ సంస్థ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా ఎంబిఏ విద్యార్థులకు జరుగుతున్న సాఫ్ట్ స్కిల్స్ వర్క్‌షాప్ నేటితో ముగిసినది కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠరావు తెలిపారు. ఈ శిక్షణ ముఖ్యముగా భవిష్యత్తులో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలకు ఎంతో ఉపయోగపడుతుందని అందులో భాగంగా కమ్యూనికేషన్ స్కిల్స్, సాంకేతిక నైపుణ్యత, అడాప్టివ్ స్కిల్స్, టైమ్ మేనేజ్మెంట్ నందు శిక్షణ ఇచ్చారని తెలిపారు. శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ పై బి. రామ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి ప్రతి వారం బిజినెస్ క్లబ్ కార్యక్రమాల ద్వారా ఈ నైపుణాలను పెంచుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ అధ్యాపక సిబ్బంది విద్యార్థులు మేజిక్ బస్సు ట్రైనర్ కె.అనూష పాల్గొన్నారు.

విశాఖ జిల్లా ఏఐటీయూసీ కి కోన లక్ష్మణకు సంబంధం లేదు

విశాఖ జిల్లా ఏఐటీయూసీ సమితి ప్రధాన కార్యదర్శి జీఎస్ జె.అచ్చుతరావు

విశాలాంధ్ర-అనకాపల్లి: విశాఖ జిల్లా ఏఐటీయూసీ కి కోన లక్ష్మణకు ఎటువంటి సంబంధం లేదని విశాఖ జిల్లా ఏఐటీయూసీ సమితి ప్రధాన కార్యదర్శి జి. ఎస్ .జె. అచ్చుతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి విశాఖ జిల్లా కాంట్రాక్టు మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శిని కోన లక్ష్మణ్ ఇస్తున్న తప్పుడు ప్రకటనలను ఏఐటీయూసీ విశాఖ జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఇకపై అతను ఇటువంటి సంఘ నిబంధనలకు విరుద్ధంగా ప్రకటనలు చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటనలో అచ్యుతరావు తెలిపారు.

గుంతలు పడిన కోనవానిపాలెం రోడ్డు

విశాలాంధ్ర కథనంపై స్పందించిన అధికారులు

విశాలాంధ్ర-యస్.రాయవరం: ఈనెల ఆరో తేదీన విశాలాంధ్ర దినపత్రికలో వచ్చిన గుంతల పడిన కోనవానిపాలెం రోడ్డు అనే కథనంపై పంచాయతీరాజ్ అధికారులు స్పందించారు. రోడ్డు గుంతల పడడం జరిగిందని వాటి సంబంధించి మరమ్మత్తు పనులను స్థానిక పంచాయతీ ద్వారా చేయించడం జరుగుతుందని పత్రికా ప్రకటన విడుదల చేశారు.

సమస్యలు పరిష్కరించాలని వివోఏల ఆందోళన

విశాలాంధ్ర -మాడుగుల: వివోఏలకు మూడు సంవత్సరాల కాల పరమతి సర్క్యులర్ రద్దు చేయాలని, వివో.ఎ.ల ఐదు నెలల జీతాలు బకాయి విడుదల చేయాలంటూ మాడుగులలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవోఎల జిల్లా ఉపాధ్యక్షులు సుంకరి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజకీయ వేధింపులు, తొలగింపులు ఆపాలన్నారు. లాంగ్ పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, మహిళా మార్టులలో సరుకుల కొనుగోలుకై బలవంతపు టార్గెట్లు ఇచ్చే పద్ధతి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివోఏల మండల అధ్యక్షులు బత్తుల గంగాభవాని, కార్యదర్శి గొల్లూరి జగదీశ్వరి, కోశాధికారి మద్దిల ఉమాశంకరి, గౌరవ అధ్యక్షులు రావాడ కొండబాబుతో పాటు బెహరా జగదీశ్వరి, కే.జయలక్ష్మి పాల్గొన్నారు.

జాలంపల్లి పంచాయతీలో పర్యటించిన ఎంపిడిఒ

విశాలాంధ్ర-మాడుగుల: మాడుగుల మండలం జాలంపల్లి పంచాయతీ గొప్పలపాలెం గ్రామంలో హౌసింగ్ లబ్ధిదారులతో ఎంపీడీవో అప్పారావు సమావేశమయ్యారు. ఇంత వరకు ఎంత బిల్లులు అందాయని, పెండింగ్ లు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. పి ఎంఏవైజి 52 బెనిఫిషర్స్ ఉన్నట్లుగా గుర్తించారు అనంతరం గొప్పల పాలెం అంగన్వాడిని విజిట్ చేశారు. జాలంపల్లి సచివాలయంను విజిట్ చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ నాయుడు, పంచాయతీ కార్యదర్శి సతీష్, వెల్ఫేర్ అసిస్టెంట్ వి.రమేష్, జడ్పీటిసి కిముదు రమణమ్మ, మండల యాదవ సంఘం అధ్యక్షులు, మాజీ సర్పంచ్ పల్లా శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పల్లా నాయుడు కోన చంటి తదితరులు పాల్గొన్నారు.

నరసింగబిల్లి లో టీడీపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-కశింకోట: రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణ ఆదేశాల మేరకు గురువారం మండలంలోని నరసింగబిల్లి గ్రామం లో మాజీ ఎంపీటీసీ మజ్జి కుమార్. ఎంపీటీసీ షేక్ దర్గా ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. పార్టీ సభ్యత్వం రూ.100లు చెల్లించి సభ్యత్వం తీసుకున్న వాళ్ళకి ఐదు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ పాలసీ వర్తిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమం లో మండల తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి జెర్రిపోతుల నూకునాయుడు మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కోటారు సంతోష్ యర్ర జ్యోతి కుమార్ ఎద్దు శంకర్ పీల్ల రాజు మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళ కార్యకర్తలు పాల్గొని సభ్యత్వలు తీసుకోవటం జరిగింది.

రుణాలమంజూరు లో ఇబ్బందులు సృష్టించొద్దు

విశాలాంధ్ర-కె కోటపాడు : రుణాలు మంజూరులో బ్యాంకు మేనేజర్లు లబ్ధిదారులను ఎటువంటి ఇబ్బందులకు గురి చేయకుండా ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయాలని లీడ్ బ్యాంకు మేనేజర్ కే సత్యనారాయణ బ్యాంకు మేనేజర్లకు సూచించారు. గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో జాయింట్ మండల లెవెల్ బ్యాంకర్ల కమిటీ సమావేశంలో మాట్లాడారు. సకాలంలో చెల్లిస్తున్న సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు వారి అర్హతను బట్టి రుణాలు మంజూరు చేయాలన్నారు. అలాగే చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్న లబ్ధిదారులకు ముద్ర రుణాలు విరివిగా అందించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ ప్రాజెక్టు మేనేజర్ కే కుమారస్వామి మండల పరిషత్ పరిపాలనాధికారి అప్పలరాజు ఎస్బిఐ ప్రతినిధి బి విజయ్‌కుమార్ తదితరులు మాట్లాడారు.

స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-యస్. రాయవరం : మండలంలోని వాకపాడు గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తోట బంగారమ్మ, ఎడ్ల శివ, పాఠశాల యాజమాన్యం కమిటీ చైర్మన్ దండా త్రిమూర్తులు, టిడిపి సీనియర్ నాయకులు తుమ్మపాల నాగేశ్వరరావు, కాలపురెడ్డి రమణ, కోన బుల్లి దొర కాలపరెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వివోఏల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-చీడికాడ: వివోఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలోని వెలుగు ఏపిఎం తాహసిల్దార్ ఎంపీడీవో లకు వివోఏలు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని మూడు సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని బకాయి పడ్డ ఆరు నెలల వేతనాలు విడుదల చేయాలని రాజకీయ వేధింపులు ఆపాలని లాంగ్ పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని మహిళా మార్టులలో సరుకులు కొనుగోలు పై బలవంతపు టార్గెట్ లు ఇచ్చే పద్ధతి రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వి అప్పలనాయుడు పి సూరిబాబు ఆర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ చేసిన హోంగార్డు కు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-అనకాపల్లి: ఎలమంచిలి టౌన్ పోలీస్ స్టేషన్ లో హెూంగార్డు గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన జీ.అప్పారావు కు ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డులు ఒక రోజు డ్యూటీ అలవెన్స్ రూ.3,82,690/- నగదు చెక్ ను తన కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ. ఎలమంచిలి టౌన్ పోలీస్ స్టేషన్ లో హెూంగార్డు అప్పారావు ప్రశంసా పూర్వకమైన విధులు నిర్వహించారని అభినందించారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పనిచేస్తున్న హెూంగార్డు ఎవరైనా విధి నిర్వహణలో మరణించినా లేదా పదవి విరమణ పొందినా వారికి ఆర్థికంగా ఆదుకునేందుకు అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా లలో పనిచేస్తున్న హెూంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే ఒక రోజు డ్యూటీ అలవెన్స్ ను ఆర్థిక సహాయంగా అందచేస్తారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ ఎ.రామ్ కుమార్ పాల్గొన్నారు.

రెవిన్యూ మాయలకు క్రిమినల్ చర్యలు తప్పవు...



=విశాలాంధ్ర-చోడవరం: మీ భూమిని మీకు తెలువకుండా ఇతరుల పేరు మీదికి మారుస్తే విలేజి రెవిన్యూ ఆఫీసర్ (వీఆర్వో), మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, తహసిల్దార్ లు సెక్షన్ 197 సీఆర్పీసి ప్రకారం నేరస్తులు అవుతారు. ఈ విషయం తెలియక రెవె'న్యూ' అధికారులు తరచూ చేస్తున్న తప్పులను సరిచేయమంటూ రెవెన్యూ కార్యాలయాలు, అధికారులు చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతూ, వాళ్లడిగే లంచాలు సర్పించుకుంటున్నాం. తప్పు చేసిన ప్రతి ప్రభుత్వ అధికారుల మీద క్రిమినల్ చర్యలు తీసుకొనవచ్చునని తెలియని ప్రజల అమాయకత్వాన్ని అధికారులు ' క్యాష్ ' చేసుకుంటున్నారు. అందులో ప్రభుత్వానికి వీరి ద్వారా రెవెన్యూ మాట ఎలా వున్నా, లక్షలాది రూపాయలు ప్రభుత్వ వేతనం తీసుకుంటున్న అధికారులు ప్రజల నుండి ముక్కు పిండి మరీ తమ రెవెన్యూ రికవరీ సాధిస్తున్నారనేది బహిరంగ రహస్యం. రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు విషయంలోను, ఒకరి భూమి మరొకరికి 1బి, ఆడంగల్ మంజూరు చేసినను, ఆడంగల్ మరియు 1బి కరెక్షన్ కోసం రైతులు ఆర్.ఓ.ఆర్. చట్టం కింద రెవిన్యూ డివిజనల్ అధికారి దగ్గర అప్పీల్ గాని, జాయింట్ కలెక్టర్ దగ్గరకు గాని అప్పీల్ వెళ్ళవలసిన అవసరం లేదు. సంబంధిత తహసిల్దార్ కు అర్జీ పెట్టుకోవాలి (మీ భూమి పత్రాలు చూపించి ఆ అర్జీకి జిరాక్స్ జతపరచాలి). మీతో విచారణ చేయకుండా మీ భూమిని ఇతరులకు ఆన్లైన్ నందు 1బి, ఆడంగల్, పట్టాదారు పాసు పుస్తకం మంజూరు చేసినందుకు గాను విలేజి రెవిన్యూ ఆఫీసర్ (వీఆర్వో), మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, తహసిల్దార్ లు సెక్షన్ 197 సీఆర్పీసి ప్రకారం నేరస్తులు అవుతారు. వీరి మీద చర్యలు తీసుకోమని పై అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు. పై అధికారులు చర్యలు తీసుకొనకపోతే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం, సుప్రీంకోర్టు తీర్పు క్రిమినల్ అప్పీల్ నెం.1837/2019 కింద తప్పు చేసిన మండల రెవెన్యూ అధికారులు శిక్షకు అర్హులు అవుతారు. తప్పుచేసిన ప్రతీ ప్రభుత్వ అధికారుల మీద క్రిమినల్ చర్యలు తీసుకొనవచ్చు. పై అధికారుల అనుమతి అవసరం. ఈ తీర్పు ప్రతీ ప్రభుత్వ అధికారికి వర్తిస్తుంది. మీ భూమి ఇతరుల పేరు మీదకి మారిందని, ఏ ఒక్కరూ టెన్షన్ పడకూడదనే అధికారులు ఆటలకు ప్రభుత్వం బ్రేక్ వేస్తోంది.

కామ్రేడ్ రమేష్ కు ఘన నివాళులు

విశాలాంధ్ర-చోడవరం: కామ్రేడ్ రమేష్ ఏడవ వర్ధంతి సందర్భంగా గురువారం చోడవరంలో మధ్యాహ్న భోజన కార్మికులు, స్కీం వర్కర్లు ఘన నివాళులర్పించారు. ఆశయాల సాధనకు నిరంతర కృషి చేసే కార్మిక నేతను కోల్పోవడం సి.ఐ.టి.యు.కి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గూనూరు వరలక్ష్మి, ఆశ యూనియన్ నాయకులు కె.వరలక్ష్మి, బి.రామలక్ష్మి, ఆర్.ఆర్.బుచ్చి రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ రమేష్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-పరవాడ; సీఐటీయు మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రమేష్ ఏడవ వర్ధంతిని పరవాడ సినిమాహాల్ కూడలిలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి

సత్యనారాయణ తదితరులు రమేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గనిశెట్టి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే రమేష్ ప్రజా జీవితంలోకొచ్చి కార్మికుల సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు చేసారని పేర్కొన్నారు. అంగన్వాడి, ఆశ, మిడ్డేమిల్, ఐకెపి వంటి స్కీం వర్కర్ల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. ఈ ప్రాంతంలో ఫార్మాసిటీ, ఎన్‌టిపీసీ పరిశ్రమల కార్మికులకు కోసం అండగా నిలబడ్డారన్నారు. కనీస వేతనాలు, బోనస్, ఉద్యోగ భద్రత కోసం ఆయన చేసిన పోరాటాలకు స్ఫూర్తిగా కార్మికులు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయుడు, జి.శ్రీను, గుర్నాథరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-పరవాడ: జేఎన్ ఫార్మా సిటీలోని రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని డిఎస్పీ కేవి సత్యనారాయణ ప్రారంభించి మాట్లాడారు. కంటి వ్యాధులపై ఎవరు అశ్రద్ధ చేయొద్దన్నారు. నిర్లక్ష్యం వహించడం వల్లనే చాలామంది అంధత్వానికి గురి అవుతున్నారని, ముందుగా సమస్యను గుర్తించి చికిత్స పొందడంతో అంధత్వాన్ని నివారించవచ్చునని పేర్కొన్నారు. ఈ ఆయన సందర్భంగా రాంకీ ఫౌండేషన్ సేవలను కొనియాడారు. ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ శ్రీకాంత్, విశాఖ ఫార్మాసిటీ డీజీఎం గిరిధర్ భక్షి మాట్లాడుతూ ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఆరోగ్య వైద్య శిబిరాలను సమీప గ్రామాల ప్రజలు, దినసరి కార్మికులు, ఫార్మాసిటీ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా ఈ శిబిరంలో సుమారు 153 మంది వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఇందులో అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేయనున్నట్లు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. ఫౌండేషన్ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో విశాఖ ఫార్మాసిటీ హెచ్ ఆర్ భరత్, రాంకీ ఫౌండేషన్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్, మహిళా కోఆర్డినేటర్ రాజేశ్వరి, ఎల్వి ప్రసాద్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటం చేసిన వ్యక్తి రమేష్

విశాలాంధ్ర-రాంబిల్లి : సిఐటియు నేత కామ్రేడ్ రమేష్ ఏడవ వర్ధంతిని మండల కేంద్రమైన రాంబిల్లిలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించారు.గురువారం నాడు రాంబిల్లి మండల కేంద్రంలో సిఐటియు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎస్ రమేష్ ఏడవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిఐటియు నేతలు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి దేముడు నాయుడు మాట్లాడుతూ కామ్రేడ్ రమేష్ చిన్నతనం నుండి తన జీవితాన్ని ఎర్ర జెండాకు అంకితమిచ్చి పని చేశారని, ఎక్కడ కార్మికులు ఉంటే అక్కడ అతను ఉండేవారన్నారు. ఈ ప్రాంతంలో ఎన్ ఏ ఓ బి నిర్వాసితుల సమస్యల పైన, ఎస్ ఈ జెడ్ నిర్వాసితుల సమస్యల పైన, కార్మికుల సమస్యల పైన రమేష్ రాజీలేని పోరాటాలు నిర్వహించారన్నారు. రమేష్ ప్రస్తుతం మన మధ్య లేకపోవడం దురదృష్టంగా భావిస్తున్నామన్నారు.ప్రతీ ఒక్క సభ్యుడు ఆయనను ఆదర్శంగా తీసుకొని,అదే స్ఫూర్తితో కార్మిక సమస్యల పరిష్కారానికి ముందుకు సాగాలని, రాబోయే కాలంలో ఐక్యంగా ఉద్యమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నేతలు చందక రామకృష్ణ, వై రాము, డి కాశియా, సిహెచ్ పవన్ కుమార్, బి అప్పారావు లక్ష్మణ్, సన్యాసిరావు, ఐద్వా నేత కె నూక రత్నం తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదు బాక్సులు ఏర్పాటు

విశాలాంధ్ర - పాయకరావుపేట: ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు ఫిర్యాదు బాక్సులు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఇచ్చిన హామీ మేరకు మొదటిదశలో మండలంలోని శ్రీరాంపురం, పాల్తేరు గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద, పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద అధికారులు ఫిర్యాదు బాక్సులు ఏర్పాటు చేశారు. అవసరమైన ప్రజలు వారి సమస్యలు పరిష్కరించుకునేందుకు ఫిర్యాదు బాక్సుల్లో వారి సమస్యలు తెలియజేయాలని అధికారులు కోరారు.

ఆలయ నిర్మాణానికి 25వేల విరాళం

విశాలాంధ్ర-మాడుగుల: మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ షిర్డి సాయిబాబా ఆలయానికి గ్రామానికి చెంఇన రాపర్తి సూర్యనారాయణ, సత్యవతి దంపతులు రూ.25వేల విరాళం అందజేశారు. ఈ విరాళాన్ని కోపరేటివ్ మాజీ అధ్యక్షులు పడాల అప్పలనాయుడకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగరాజు, జొన్నపల్లి నాగరాజు, అప్పన్న కోటేశ్వరరావు, కాతా చిరంజీవి పాల్గొన్నారు.

క్యాన్సర్ దినోత్సవంపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-కశింకోట: మండలంలోని తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా ర్యాలీ మరియు అవగాహన సదస్సు నిర్వహించబడినది. ఈ కార్యక్రమం డాక్టర్ యు.రమేష్ మాటలుడుతూ మహిళలు, బాలికలు క్యాన్సర్ ఆరోగ్య సంరక్షణ కోసం ముందుస్తు పరీక్షలు సత్వర చికిత్స చేసుకొవాలని అన్నారు. ద్వారా పూర్తిగా క్యాన్సర్ నుండి అందర్నీ సంరక్షించ వచ్చని తెలిపారు. అందుబాటులో ఉన్న చికిత్స, క్యాన్సర్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి, విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య బోధకులు ఎం.ఎస్.వి. ప్రసాద్, ఆరోగ్య విస్తరణ అధికారి ఏ.వి. సుబ్బారావు, ఏం.పి. హెచ్. ఇ.ఓ , కె.ఎస్.ఆర్.కె. నరసింహారావు పాల్గొన్నారు. అచ్చెర్ల జరిగిన ర్యాలీ గ్రామ టీడీపి అధ్యక్షులు నైనముశెట్టి రమణ రావు, బూషణం, జనసేన నాయకులు జాన్, అంగన్వాడీ కార్యకర్తలు కమల దేవి, నాగమణి, నాగసత్య ఏ. ఎన్. ఎం లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థినిలతో పనులు చేయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ డిమాండ్

విశాలాంధ్ర-అనకాపల్లి : జిల్లాలోని ఎలమంచిలి మండలంలోని బాలిక ఉన్నత పాఠశాల లోని విద్యార్థులు తో తరగతి గదులు , ఆట స్థలం శుభ్రం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి , కలెక్టర్ ప్రతినిధి వీఆర్వో బి.దయానిధి కి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం.రమణ మాట్లాడుతూ. పాఠశాలకు స్వీపర్ ను నియమించినప్పటికీ క్లాస్ టీచర్ , హెచ్ఎంలు విద్యార్థులతో ఈ పనులు చేయించడం సరైన పద్ధతి కాదని పెన్నులు పట్టుకోవాల్సిన చేతులతో చీపురులు పనులు చేసే సామాగ్రి పట్టుకోవడం అది ఉపాధ్యాయులే పట్టుకోమని చెప్పడం అత్యంత దారుణమని ఇటువంటి ఘటనలు పునరావతం కాకుండా సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేని ఎడల విద్యార్థులందరినీ ఐక్యం చేసి పోరాటం ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కే. అర్జున్ పాల్గొన్నారు.

ఫండమెంటల్స్ ఆఫ్ కామర్స్ పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర -వరవాద: గొన్నువానిపాలెం గొన్న కళాశాల ఆచార్యులు డాక్టర్ బి.ఓం నమశ్శివాయ (హెచ్ వోడి ఎంబీఏ అండ్ టీపీఓ) ప్రచురించిన ఫండమెంటల్స్ ఆఫ్ కామర్స్ అనే పుస్తకాన్ని గురువారం కళాశాల సెక్రటరీ గొన్న హేమ్ చంద్ నాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హేమ్ చంద్ నాయుడు ఆచార్య ఓం నమశివాయను శాలువాతో సత్కరించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ప్రచురణలకు కృషి చేయాలన్నారు. ఆచార్యుల వృత్తి పరమైన అభివృద్ధికి కళాశాల యాజమాన్యం సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పిఎస్ఎన్ మూర్తి, విభాగ అధిపతులు పాల్గొన్నారు.

కొండల అగ్రహారంలో చెత్త ట్రాక్టర్లు అడ్డగింత

విశాలాంధ్ర-మాకవరపాలెం: పంచాయతీ నుంచి చెత్తను తీసుకువచ్చి సర్పానది సమీపంలో వేసేందుకు ప్రయత్నిస్తున్న ట్రాక్టర్లను కొండల అగ్రహారం గ్రామ టీడీపీ నాయకులు అడ్డగించారు. స్థానిక గ్రామంలోని చెత్తనే డంపింగ్ యార్డుకు తరలిస్తున్నామని, మాకవరపాలెం చెత్తను కొండల అగ్రహారం సర్పానదిలో ఎలా వేస్తారు అంటూ టీడీపీ నాయకులు సుర్ల గౌరీ శంకర్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు చెత్తను తీసుకువచ్చిన ట్రాక్టర్లను అడ్డగించి, వెనక్కి పంపించారు.

ఆయిల్ ఫామ్ పంటపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-నాతవరం: మండలంలో వీకే గూడెం గ్రామంలో గురువారం ఉద్యానవన శాఖ అధికారి ఎస్.శిరీష ఆయిల్ ఫామ్ రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంట ప్రాముఖ్యత, యాజమాన్య పద్ధతులు, పంట విస్తీర్ణం మీద అవగాహన కలిగించారు. పంటను ప్రోత్సహిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను తెలియపరచి, ఆయిల్ ఫామ్ మొక్కల మీద 100% రాయితీ, ఎరువులు మీద 50% రాయితీని నాలుగు సంవత్సరాలపాటు ఇస్తుందని, వాటితోపాటు అంతర పంటల మీద 50% రాయితీని ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. ఆర్‌కెవివై పథకం కింద జీడి మామిడి, బొప్పాయి, జామ, కోకో, మరియు కొత్తగా కొబ్బరి పంటను వేసుకునే రైతులకు ప్రభుత్వం పలు సబ్సిడీ పథకాలు అందజేస్తుందని అన్నారు. అనంతరం ఆయిల్ ఫామ్ కంపెనీ మేనేజర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, యాజమాన్యం అనుసరించాల్సిన పద్ధతులను వివరిస్తూ అధిక దిగుబడులు ఆర్జించే మార్గాలు ,సూచనలను రైతులకు తెలియజేశారు. రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విఓఏ లకు ఉద్యోగ భద్రత కల్పించాలి: సిటూ

విశాలాంధ్ర-నాతవరం: వివో ఏలకు ఉద్యోగ భద్ర కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం నాడు నాతవరం మండల సమాఖ్య, ఎంపీడీవో కార్యాలయం, ఎమ్మార్వో కార్యాలయం వద్ద వివో ఎ ల సంఘం ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు వి ఒ ఎ ల సంఘం గౌరవ అధ్యక్షులు వివి శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు హాజరై మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు వి ఓ లను మూడు సంవత్సరాలకు తొలగించే జీవో రద్దు చేసి, కొత్త జీవో ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. అలాగే ఇన్సూరెన్స్, యూనిఫామ్ సౌకర్యాలు కల్పించాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో క్రాంతి, బుజ్జి, త్రినాధులు పాల్గొన్నారు.